# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

తిరుపతి నెల్లూరు

గురువారం 2 నవంబర్ 2023 పేజీలు : 6








## జనంమెచ్చిన...

# సంజీవయ్య

ప్రేమ, నమ్మకం, ఆప్యాయత, అనురాగాలకు పెట్టింది పేరు



- మాట తప్పని, మడమ తిప్పని వ్యక్తిత్వం
- సూళ్లూరుపేట నియోజకవర్గప్రజల పెన్నిధి
- ప్రజల మనసు తెలుసుకున్న నేత
- ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా జనం మెచ్చిన నాయకుడు
- ప్రతి గ్రామంలో పర్యటనలు చేస్తూ ప్రజలతో మమేకం
- కష్టాల్లో ఉన్న వారికి అండగా ఆర్థికంగా చేయూత
- సూళ్లూరుపేట నియోజకవర్గంలో లో ఎదురులేని మనిషి
- రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన సంజీవయ్య
- మూడోసారి విజయం ఖాయం అంటున్న రాజకీయ విశ్లేషకులు



ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య .ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా జనం మెచ్చిన నాయకుడిగా నిలిచిపోతున్నారు.అటు మాస్, ఇటు క్లాస్. జనం మెచ్చిన నాయకుడు గా సంజీవయ్య ప్రజల మనసులో ప్రజలకు సేవ చేస్తూ బుల్లెట్ల దూసుకుపోతున్నారు.జనంలో ఉంటే మాస్ లీడర్.ప్రతినిధులతో ఉంటే ఆయన పక్కా క్లాస్. అటు పార్టీని, ఇటు ప్రజలని, అటు నాయకులని,ఇటు తన పదవిని బ్యాలెన్స్ చేస్తూ సంజీవయ్య సమగ్ర నాయకుడిగా ఎదుగుతున్నారు.ఓవైపు నియోజకవర్గ అభివృద్ధికి కోట్ల రూపాయలు తీసుకురావడం.మరోవైపు ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందించడం.ఒక మనిషిలో ఇన్ని వేరియేషన్లా..? ఒకే మనిషి ఇన్ని పనులు చేయగలరా. ఎమ్మెల్యేగా తన నియోజకవర్గ బాగోగులు చూసుకుంటూ, అభివృద్ధి కార్యక్రమాలు చేయిస్తూ, ప్రజల కష్టాలను తీరుస్తూ , పార్టీ సమస్యలను చక్కబెడుతూ.ఇన్ని పనులు సమర్థంగా చేసే నాయకుడెవరు అంటే సమకాలీన రాజకీయాల్లో సంజీవయ్య మాత్రమే అని చెప్పాలి. కేవలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్టీ కార్యకర్తలు, నాయకులు చెప్పేమాట కాదిది. పార్టీలతో సంబంధం లేకుండా ఆయనను అభిమానిస్తున్న వారు, నియోజకవర్గ ప్రజలు చెప్పే నిజం ఇది. అభివృద్ధి చేయడంలో అట్లుంటది మనతోని.అంటూ చెప్పడంలో ఆయన అభివృద్ధి కార్యక్రమాలను చెప్పకనే చెప్పవచ్చు . ప్రజలతో కలసి మెలిసి ఓ అన్నలా,సంతోషంగా అందర్నీ నవ్వించడంలోనూ ఆయన నేర్పరి. మీకో ముచ్చట చెబుతా.. అంటూ సభికుల్ని కట్టిపడేసే ప్రసంగాల్లోనూ కి ఎవరూ ఎదురు లేరు. మామ నుంచి నేర్చుకున్న మంచితనం ఆయన నేర్పినమంచి లక్షణాలతోపాటు, సూళ్లూరుపేట నియోజకవర్గంలో అటు ప్రజల నుంచి, ఇటు నాయకులు కార్యకర్తలు అభిమానుల నుంచి తనదైన ఇమేజ్ ని సృష్టించుకుని మామకుతగ్గఅల్లుడిగా.పేరుతెచ్చుకున్నారు . జనంలో ఉంటే.ఫుల్ హ్యాండ్ షర్ట్ ని రెండు మడతలు పైకి పెట్టి, చేతికి వాచీ పెట్టి చాలా సింపుల్ గా కనిపిస్తారు. ఆయన ప్రజల్లో ఉన్నప్పుడు కుటుంబంలో బిడ్డగా, అన్నగా ,తమ్ముడిగా, అన్నా బాగున్నావా, తమ్ముడు బాగున్నావా, అక్క బాగున్నావా, అమ్మ బాగున్నావా, అంటూ ఆయన ప్రజల్లో మమేకమై ఓ ఆత్మ బంధువుడిగా ఆయన మారిపోతారు. వారిలో ఒకరుగా కనిపిస్తారు. ఆయన వ్యవహార శైలికి ముగ్ధులవుతారు, మాట తీరుకి మంత్రముగ్ధులవుతారు. సంజీవయ్యని ప్రజలు, నాయకులు, మహిళలు ఆయనని బహిరంగ వేదికలపై పొగడ్తలతో ముంచెత్తుతారంటే దానికి కారణం ఆయన వ్యవహార శైలి , ఆయనమంచితనం,మాత్రమే.సంజీవయ్య.నియోజకవర్గానికి , మండలానికి ,గ్రామానికి,వచ్చినా, పల్లెల్లో అడుగు పెట్టినా.. సంజీవయ్య మనలో ఒకరిగా కలసిపోతారు. మనవాడు, మనందరివాడు అనిపించుకుంటారు.

ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :



వివరాలు 2 లో

ప్రజాప్రశ్న
గురువారం 2 నవంబర్ 2023

# జనం మెచ్చిన సంజీవయ్య







**ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ఎమ్మెల్యే సంజీవయ్య సులూరుపేట నియోజకవర్గంలో తనదైన ముద్ర వేసుకొని ప్రజలు మన్ననలుపొందుతున్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో నిఅన్ని ప్రాంతాల ప్రజల మదిలో చెరగని ముద్ర వేసుకున్న పవర్‌ఫుల్ లీడర్ గాఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పేరు తెచ్చుకుంటున్నారు.ఆయన పేరులోనే కాదు.. మ్యానరిజంలోనూ రాజసం ఉట్టిపడుతుంది. ఆయన చిరు నవ్వులో ఆప్యాయత, ఆత్మీయత ఊగిసలాడుతుంది. తెలుగోడి తెగువకు నిలువుట ద్దంలా , నిండైన ఆహార్యం, అన్నివేళలా ఆకట్టుకునే చిరుదరహాసం. మడమతిప్పని గుణం. ఎవరికైనా ఎదురెళ్లే మొండి ధైర్యం.సాయం కోరి వచ్చిన వారికి అండగా నిలిచే తత్వం. అభాగ్యులను అక్కున చేర్చుకుని అభిమానించే స్వరం.ఇవి సంజీవయ్య పేరు గుర్తుకొస్తే.. కళ్లముందు కదలాడే రూపం. తొమ్మిదిన్నర ఏళ్ల వైసిపి పార్టీలో సూళ్లూరుపేట ఎమ్మెల్యేగా రెండు దపాలుగా 2014 నుంచి 2023 వరకు ఎమ్మెల్యేగా ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఆదరించి గెలిపించారు. 2014లో ఎమ్మెల్యేగా గెలుపొందిన తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంది. అప్పుడేమీ అభివృద్ధి పనులు చేయలేకపోయినా 2019లో వైసిపి అధికారంలోకి వచ్చి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. నవరత్నాలు ద్వారా అనేక సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా నేరుగా ప్రజల ఖాతాల్లోనే నిధులు జమ చేశారు. ప్రజలకు ప్రభుత్వం చేసిన మంచి పనులు సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాల ంటూ గడపగడపకు మన ప్రభుత్వం పేరిట ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందుతున్న తీరును ప్రజలకు వివరిస్తూ గడపగడప్‌కు నియోజకవర్గ అభివృద్ధికి కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేం ఴం చి సిమెంట్ రోడ్లు, డ్రైనేజ్ కాలువలు, త్రాగు నీటికి ప్రాధాన్యం ఇచ్చా రు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు.ఏ ప్రభుత్వంలో లేని సంక్షేమ పథకాలు ప్రజలకు అందించి సులూరుపేట నియోజకవం్గంలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య గా తన స్థానాన్ని సుస్థిరపరచుకొని జనం మెచ్చిన నేతగా కిలివేటి సంజీవయ్య ప్రజల్లోకి దూసుకెళ్తున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ తరపున సంజీవయ్య మామ పసల పెంచలయ్య ఎమ్మెల్యేగా గెలుపొంది గృహ నిర్మాణ శాఖామంత్రిగా పనిచేశారు. పసల పెంచలయ్య వర్గం ఇతర నాయకులు కిలివేటి సంజీవయ్యకు టికెట్ వచ్చే లా కృషి చేశారు. మూడో దప్పగా ఎమ్మెల్యేగా టికెట్ దక్కించుకొని హ్యాట్రి క్ కొట్టాలని న ఉవ్విల్లు ఊరుతున్న సులూరుపేట నియోజకవర్గంలో ఆరు మండలాల్లో ప్రతి గ్రామాన్ని టచ్ చేసి సుడిగాలి పర్యటనలు చేశారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి వాటిని సకాలంలో పూర్తి అయ్యేలా చేసి ప్రజలకు చేరువయ్యారు. సంజీవయ్య నిరాడంబరుడుగా ప్రజల కోసం ప్రతి క్షణం కష్టపడుతూ, ప్రజల పక్షాన నిలబడుతూ, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సఫలమయ్యారు. పేద ప్రజలు కష్టాలు తెలుసుకొని తాను ఉన్నానంటూ మీకేం కాదని ప్రజలకు భరోసా ఇస్తూ. సంక్షేమ పథకాలు రానివారికి సైతం సచివాలయంలో దరఖాస్తు చేయించుకోవాలని వాలంటీర్ల ద్వారా ప్రజాసేవలను విస్తృతం చేసి ప్రజలు మన్నలను పొందుతున్నారు. నియోజకవర్గంలో ప్రతిపక్షపార్టీలను ఎదుర్కొనే సత్తా దమ్ము ధైర్యం కిలివే టి సంజీవయ్యకే ఉందని విశ్లేషకులు అంటున్నారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ ఎమ్మెల్యేగా సంజీవయ్య గెలుపొందే అవకాశాలు ఉన్నాయని రాజకీ య విశ్లేషకులు చెబుతున్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కు ప్రజల నుంచి పూర్తి మద్దతు ఉందని నాయకులు ఇటు నియోజకవర్గ ప్రజలు, అటు సర్వేలు, ఆయనకే అనుకూలంగా ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.ఏది ఏమైనా 2024 ఎన్నికల్లో జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యకే విజయం వరిస్తుందని ప్రజలు భావిస్తున్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పులివర్తి



**చంద్రగిరి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** చంద్రగిరి మండలం ఏ. రంగంపేట గ్రామానికి చెందిన తేజ & దొరబాబు వివాహానికి హాజరైన టిడిపి పార్లమెంటరీ అధ్యక్షుడు చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని నాయకులతో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పాకాలలో



**పాకాల ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** పాకాల మండలం ఆదెనపల్లి పంచాయతీ పులివర్తివారిపల్లి గ్రామానికి చెందిన బుజ్జమ్మ %ఢ% గురుస్వామి గార్ల కుమార్తె కుసుమ వివాహానికి హాజరైన టిడిపి పార్లమెంటరీ అధ్యక్షుడు చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని నాయకులతో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న పత్రికను..
చదవండి చదివించండి

# వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడాలి



మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం

**నాయుడుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** 2024లో జరుగనున్న ఎన్నికల్లో వైసిపి అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు . బుధవారం ఆయన స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి నాయుడుపేట పట్టణంలోని చంద్రబాబు నాయుడు నగర్ లో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతి గడపకు వెళ్లి వైసీపీ ప్రభుత్వం చేపడుతున్న అరాచకాలను తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి శూన్యం అన్నారు.ప్రజలు తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించి అధికారంలోకి తీసుకురావాలని కోరారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన వెంటనే మహానాడు సందర్భంగా విడుదల చేసిన మేనిఫెస్టో ప్రకారం మహిళాభివృద్ధికి కృషి చేస్తారని తెలియజేశారు. మాజీ ఏఎంసీ చైర్మన్ శిరసనం భేటీ విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ అక్రమ కేసులో అరెస్ట్ అయిన చంద్రబాబు నాయుడుకు మధ్యంతర బెయిల్ రావడంతో ఆంధ్ర రాష్ట్రానికి పది రోజులు ముందే దీపావళి పండుగ వచ్చిందని అన్నారు. బాబుకు బెయిల్ వచ్చిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పండగ వాతావరణం ఏర్పడిందని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో 45 రోజులు పాటు బాబు షూరిటీ



భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రతిగడపకు వెళ్లి వైసిపి అరాచకాలను వివరించనున్నట్లు తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు కంభం విజయరామరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు కందల కృష్ణారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు సంచి కృష్ణయ్య, పసల గంగా ప్రసాద్,అవధానం సుధీర్,బిరదవాడ నారాయణ,నానబాల సుబ్బారావు మల్లాం రవి, శివ కుమార్ రెడ్డి,జివిఆర్ నాయుడు, బల్లి ముత్యాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న గురువారం 2 నవంబర్ 2023



## ఏ.లీలావతి కర్మాక్రియలకు హాజరైన టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని

**తిరుపతి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తిరుపతి రూరల్ మండలం పెరుమాలపల్లి గ్రామానికి చెందిన టిడిపి రూరల్ మండలం పార్టీ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి కోడలు లీలావతి కర్మక్రియలకు హాజరై చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని నాయకులతో కలిసి లీలావతి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు . ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవకై జగనన్న సేవాసమితి ఏర్పాటు

- -విద్య , వైద్యం,ఆహారం అందించడమే ముఖ్య లక్షం



**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** పేద ప్రజలకు సేవలు అందించడమే ముఖ్య లక్ష్యంగా వైయస్సార్ జగన్ అన్న సేవా సమితి ఏర్పాటు చేయడం జరిగిందని వైసీపీ నాయకులు జడ్పీటీసి ఊటుకూరు యామిని భర్త ఊటుకూరు మహేందర్ రెడ్డి పేర్కొన్నారు బుధవారం పట్టణంలోని పిఆర్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసి వాటిని పూర్తిస్థాయిలో అమలు చేసి పేద ప్రజల అండగా నిలుస్తూ వారి గుండెల్లో స్థానం సంపాదించుకున్నారని జగనన్న మార్గంలో నడుస్తూ ఆయనను ఆదర్శంగా తీసుకొని గూడూరు పట్టణం,గూడూరు మండలంలో నిరుపేదలకు విద్యా వైద్యం ఆహారం అందించడమే ముఖ్య లక్ష్యంగా జగనన్న సేవా సమితి ఏర్పాటు చేశామని త్వరలో పూర్తిస్థాయిలో సేవా కార్యక్రమాలు మొదలుపెట్టడం జరుగుతుందన్నారు. 28 పంచాయతీలకు గాను 19 మంది కమిటీ మెంబర్స్తో 250 మంది వాలంటీర్స్ తో సేవా కార్యక్రమాలు చేసేందుకు అడుగులు వేస్తున్నామని దీనికి ప్రతి ఒక్కరు తమ ఆశీర్వాదాలు అందించాలని ఆయన కోరారు. అంగన్వాడి కేంద్రం దగ్గర నుండి చదువుల్లో బాగా రాణిస్తూ ఉన్న ఇంటర్మీడియట్ చదివే ప్రతి పేద విద్యార్థికి సేవా సమితి తరపున సహాయ సహకారాలు కచ్చితంగా అందిస్తామని హామీ ఇచ్చారు. అతి త్వరలో కమిటీ సభ్యులను పరిచయం చేస్తూ పెద్ద స్థాయిలో నిరుపేదలకు అండగా నిలుస్తూ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో కి డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి



**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** గూడూరి ఎమ్మార్వో గా పని చేస్తున్న లీలారాణి కి డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది.గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో కిరణ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి పొందిన లీలారాణి కి పలువురు రెవెన్యూ అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

# రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తు చంద్రబాబు నాయుడు తోనే సాధ్యం





- యువత భవితకు టిడిపితో దిశా నిర్దేశం
- నిర్వీర్యమైన రాష్ట్ర వ్యవస్థలకు చంద్రబాబుతో జీవం
- రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెట్టాలంటే టిడిపి విజయం సాధించాల్సిందే
- దొంగ ఓట్ల సృష్టికర్త చంద్రగిరి ఎమ్మెల్యే
- పేదలకు ఇల్లు నిర్మించ లేకపోయినా జీరో ఇంటి నెంబర్లను కనిపెట్టారు
- కనుచూపులో కానరాని అభివృద్ధి
- పంచాయతీలను కనుమరుగు చేసిన ప్రజా కుతంత్రులు

**చంద్రగిరి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తు చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. రామచంద్రాపురం మండలం కమ్మపల్లి పంచాయతీలోని దేశాలు కండ్రిగ దళితవాడ సిద్దేశ్వర ఎస్టీ కాలనీ గ్రామాలలో నాని బుధవారం "బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన నానికి నాయకులు యువత గ్రామ పొలిమేరల నుంచి పూల జల్లు కురిపిస్తూ బాణాసంచా పేల్చుతూ అపూర్వ స్వాగతం పలికారు. గ్రామంలో మహిళలు మంగళ హారతులు పడుతూ ఎర్ర నీళ్ళతో దిష్టి తీసి బ్రహ్మరథం పట్టారు. ముందుగా ఆలయంలో పూజలు నిర్వహించి టిడిపి నాయకులతో కలిసి నాని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అందరినీ పేరుపేరునా పలకరిస్తూ ఆప్యాయంగా యోగక్షేమాలు తెలుసుకున్నారు. కరపత్రాలను పంచుతూ గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాలుగా రాష్ట్రంలో అవినీతి అరాచకం దోపిడీ, రాజ్యమేలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ధన దాహంతో వైసిపి నాయకులు రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలను బెదరగొట్టి ,కొత్త పరిశ్రమలను తీసుకొని రాలేకపోయారని దీంతో యువత పూర్తిగా ఉపాధి కోల్పోయింది అన్నారు. చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రిగా వస్తే కానీ యువత భవితకు దిశా నిర్దేశం జరగదన్నారు. రాష్ట్రంలో పోలీసు, రెవెన్యూ, విద్య ,ఉద్యోగ వ్యవస్థలు సైకో జగన్ వికృత శేష్టలతో పూర్తిగా నిర్వీర్యమైపోయాయని, చంద్రబాబు వస్తే కానీ వ్యవస్థలకు జీవం రాదన్నారు. గతంలో దళిత వాడల అభివృద్ధికి కేటాయించిన ఎస్సీ ఎస్టీ ఉపప్రణాళికలు పక్కదారి పట్టాయి అన్నారు. దళిత గిరిజన యువతకు స్వయం ఉపాధి కల్పనలో భాగంగా కొత్త వాహనాలు టిడిపి ప్రభుత్వం అందించిందని ఆ పథకం నేడు పూర్తిగా అనాధారణకు గురైందన్నారు. అపారమైన సహజ వనరులు కలిగిన మన రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెట్టాలంటే టిడిపి అధికారంలోకి రావాల్సిందేనని చెప్పారు.



### దొంగ ఓట్లు సృష్టికర్త ఎమ్మెల్యే చెవిరెడ్డి

రాష్ట్రంలో దొంగ ఓట్ల సృష్టికర్త ఎవరైనా ఉన్నారంటే అది మన చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డే నని నాని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గంలో పేదలకు ఒక ఇల్లు కట్టివ్వలేకపోయినా ఎమ్మెల్యే జీరో ఇంటి నెంబర్లను కనిపెట్టి వేలాది దొంగ ఓట్లను అడ్డదారిలో అధికారులను భయపెట్టి చేర్చారని వివరించారు. ఎన్నికల సంఘం అధికారుల ఆదేశాలను కూడా పాటించనివ్వకుండా స్థానికంగా ఉన్న బిఎల్ఓ లను ,ఎన్నికలతో సంబంధం ఉన్న అధికారులను భయపెట్టి చెవిరెడ్డి ప్రజాస్వామ్య ధర్మానికి గండి కొట్టారని నాని విమర్శించారు. చంద్రగిరి నియోజకవర్గంలో అభివృద్ధి అంటే ఏమిటో కనుచూపుమేరలో కనపడటం లేదని నాని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో దశాబ్దాలుగా ఉన్న పంచాయితీలను తన ఇష్టారాజ్యంగా కనుమరుగు చేసిన ప్రజా కుతంత్రుడు చెవిరెడ్డి అని తెలిపారు. వీటన్నిటిని అదుపు చేయాలంటే 2024 ఎన్నికలలో ఓటు అనే ఆయుధంతో వైసిపికి బుద్ధి చెప్పి టిడిపిని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. ఎలాంటి అవినీతి మరకలేని చంద్రబా బు నాయుడు ని తిరిగి ముఖ్యమంత్రి చేసుకునేదాకా ప్రతి ఒక్కరు కలిసికట్టు గా ముందుకు సాగదామని పిలుపునిచ్చారు. చంద్రగిరి నియోజకవర్గంలో పులివర్తి నాని అనే మిమ్మల్ని ఎమ్మెల్యేగా గెలిపించేదాకా విశ్రమించబోమని దళితులు నానికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు కార్యకర్తలు యువత మహిళలు అభిమానులు పాల్గొన్నారు.

# అమరజీవికి తెలుగువారి గుండెల్లో సుస్థిర స్థానం





- గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్
- అమరజీవి సేవలు చిరస్మరణీయం
- గూడూరు ఆర్డీవో కార్యాలయం లో
- ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు
- పొట్టి శ్రీరాములు విగ్రహనికి పూల మాలలు వేసి నివాళిలు అర్పించిన
- ఆర్డీవో కిరణ్ కుమార్ తహసీల్దార్ లు
- అనేక పోరాటాల ఫలితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆవిర్భవించింది

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా బుధవారం గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం నందు అమర జీవి పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి గూడూరు రెవిన్యూ డివిజనల్ అధికారి ఎం. కిరణ్ కుమార్ డివిజన్ పరిధిలోనీ మండల తహసీల్దార్ లు, ఆర్డీవో కార్యాలయం సిబ్బంది తో కలిసి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనేక పోరాటాల ఫలితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. దీనిని పురస్కరించుకొని గూడూరు డివిజన్ ప్రజలందరికీ రెవిన్యూ తరపున ఆర్డీవో శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆర్డీవో కిరణ్ కుమార్ మాట్లాడుతూ భారత దేశం స్వాతంత్ర్యం సాధించాక ఏర్పడిన తొలి భాషాప్రయుక్త రాష్ట్రమన్నారు. తెలుగు బాష మాట్లాడే ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఆంధ్రరాష్ట్ర ఏర్పాటుకు పొట్టిశ్రీరాములు చేసిన కృషి చిరస్మరణీయం అని కొనియాడారు. ఆయన చేసిన త్యాగం, పోరాటం నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏ ఓ మునిలక్ష్మి, డివిజనల్ సర్వేయర్ మునిస్వామి, గూడూరు తహసీల్దార్ బాల లీలారాణి,కోట తహసీల్దార్ పద్మావతి, చిల్లకూరు తహసీల్దార్ శ్రీనివాసులు , వాకాడు తహసీల్దార్ నరసింహ రావు , చిట్టమూరు తహసీల్దార్ విజయలక్ష్మి, ఆర్డీవో సీసీ అఖిల్, సిబ్బంది పాల్గున్నారు.

ప్రజాప్రశ్న గురువారం 2 నవంబర్ 2023

# శ్రీసిటీని సందర్శించిన 'జాగృతి జి20 స్టార్టప్ 20' యాత్రా బృందం






- యాత్రలో పాల్గొన్న 520 మంది సభ్యులు
- అంకుర సంస్థల స్థాపించాలన్న యువతకు శ్రీసిటీ స్ఫూర్తిదాయకమంటూ ప్రశంస

**శ్రీసిటీ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** దేశంలోని వివిధ రాష్ట్రాలు మరియు జి20 దేశాలకు చెందిన సుమారు 520 మంది 'జాగృతి జి20 స్టార్టప్ 20 యాత్ర' బృంద సభ్యులు బుధవారం శ్రీసిటీ సందర్శించారు. ఔత్సాహక పారిశ్రామికవేత్తలను తయారుచేసే లక్ష్యంతో జాగృతి సేవా సంస్థాన్ స్వచ్ఛంద సంస్థ ఏటా చేపట్టే ఈ జాగృతి యాత్ర, ప్రత్యేక రైలు ప్రయాణం ద్వారా దేశమంతా పర్యటించి, వివిధ రంగాలలో ఆదర్శవంతులను (రోల్ మోడల్‌లు) కలుసుకుని వారితో సంభాషించడం ద్వారా యాత్రికులలో స్ఫూర్తిని నింపుతుంది. బృందానికి సాదర స్వాగతం పలికిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, జాగృతి యాత్ర బృందం శ్రీసిటీకి రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రపంచ తయారీ కేంద్రంగా ఎదగాలన్న భారతదేశ ఆశయానికి ఊతమిస్తూ, భారీ ఉద్యోగాల కల్పనతో అత్యంత అనుకూల వ్యాపార నగరాల్లో ఒకటిగా రూపుదిద్దుకున్న శ్రీసిటీ, జాగృతి యాత్ర దర్శనీయ స్థలాల్లో చేర్చబడడం, ఆరవ సారి సందర్శనకు రావడం తాము అత్యంత గౌరవప్రదంగా భావిస్తున్నామన్నారు. కచ్చితంగా ఈ యాత్ర వారి జీవితాల్లో ఆశించిన మార్పును తీసుకువస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. వారు ఆశించిన మంచి భవిష్యత్తు పొందాలంటూ యాత్రికులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీసిటీ ప్రత్యేకతల గురించి వివరిస్తూ, దేశంలోనే అతిపెద్ద వ్యాపార గమ్యస్థానాలలో ఒకటిగా, దేశ వ్యాప్తంగా విదేశీ పెట్టుబడులను ఆకర్షించే అవకాశం ఉన్న 'తయారీకి పది గొప్ప ప్రదేశాలలో' ఒకటిగా శ్రీసిటీ ఎదిగిందని రవీంద్ర సన్నారెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం 28 దేశాల నుండి 210 పైగా కంపెనీలు శ్రీసిటీలో పెట్టుబడి పెట్టాయన్నారు. ఆటోమోటివ్, లోకోమోటివ్స్, ఎలక్ట్రానిక్స్, ఇంజనీరింగ్, ఫార్మాస్యూటికల్స్, ఎఫ్ఎంసీజీ, ఫుడ్ ప్రాసెసింగ్, వేర్‌హౌసింగ్ ఇతర పలు విభాగాలకు చెందిన పరిశ్రమలు ఇందులో ఉన్నాయని తెలిపారు. కార్బన్-న్యూట్రల్ తయారీ కేంద్రంగా గుర్తింపు పొందాలనే లక్ష్యంతో పలు పర్యావరణ హిత కార్యక్రమాలను అమలు చేయడంతో పాటు స్థిరమైన పర్యావరణ వ్యవస్థ ఏర్పాటు కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు వివరించారు. పర్యటనలో భాగంగా తాము రోల్ మోడల్ గా ఎంచుకున్న డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డిని కలిసి ముచ్చటించారు. వివిధ అంశాలపై ప్రశ్నలు వేసి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. అనంతరం, శ్రీసిటీ పరిసరాలను వీక్షించడంతో పాటు ఈ-ప్యాక్, అంబర్, థెర్మాక్స్, వీఆర్వీ, ఆక్సిలెంట్ ఫార్మా, ఏఎల్ఎఫ్, జడ్ టి టి, ఎంఎండి, ట్రూన్ టెక్నో ఫ్యాబ్, బెర్జిన్ పైప్స్ పరిశ్రమలను సందర్శించారు. శ్రీసిటీ ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాలు, వ్యాపారానుకూల వాతావరణం, స్థిరమైన పర్యావరణ వ్యవస్థ, ఉపాధి, ఉత్పత్తి సామర్థ్యం అద్భుతమంటూ ఈ సందర్భంగా వారు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. తమ బృందానికి సందర్శన అవకాశం కల్పించిన శ్రీసిటీ యాజమాన్యానికి జాగృతి సంస్థ సీఈఓ అశుతోష్ కుమార్ ప్రత్యేక కృత్ఞతలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ, దేశంలోనే అత్యుత్తమ పారిశ్రామిక నగరంగా ఎదుగుతున్న శ్రీసిటీ, తాము సందర్శనకు వచ్చే ప్రతిసారి కొత్తదనంతో కొత్త పరిశ్రమలతో కనిపిస్తోందని ప్రశంసించారు. తమ యాత్రా బృందానికి ఈ ప్రాంతం నిజంగా ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. 'ఔత్సాహక పారిశ్రామికవేత్తలతో దేశ నిర్మాణం' లక్ష్యంగా భారతదేశంలో 15 ఏళ్ల నుంచి జాగృతి యాత్ర నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది జి20 స్టార్టప్20 భాగస్వామ్యంతో జి 20 ఢిల్లీ డిక్లరేషన్ మేరకు ప్రపంచ అంకుర సంస్థల పర్యావరణం దిశగా యువతను ప్రోత్సహిస్తూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్ ఐ డి బి ఐసహకారంతో 14 రోజుల పాటు 8000 కిమీ రైలు ప్రయాణం ఈ యాత్రలో కొనసాగుతుంది. 2008 నుండి 7500 మంది భారతీయ, అంతర్జాతీయ యువతను ఈ యాత్ర ప్రభావితం చేసింది. దేశంలోని టైర్ 2, టైర్ 3 జిల్లాలను ప్రధానంగా పరిగణనలోనికి తీసుకుని, ఆయా ప్రాంతాలలో పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థ స్థాపనపై ప్రత్యేక దృష్టి సారించింది.



## నూతన ఎబివిపి కార్యదర్శిగా వినయ్

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఎబివిపి గూడూరు నగర శాఖ ఆధ్వర్యంలో నగర అభ్యాస వర్గ నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ఎబివిపి తిరుపతి జిల్లా కన్వీనర్ సన్నీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 75 సంవత్సరాలుగా ఎబివిపి విద్యార్థుల కోసం అలాగే ఈ దేశం కోసం పని చేస్తుందని ఇలాంటి విద్యార్థి సంఘంలో పని చేయడం అదృష్టం అని ప్రతి ఒక్క విద్యార్థి ఈ దేశం గురించి దేశ అభివృద్ధి గురించి ఆలోచించాలని వారు అన్నారు. ఆర్ఎస్ఎస్ జిల్లా సహ బౌధిక్ ప్రముఖ్ మల్లికార్జున మాట్లాడుతూ విద్యార్థులలో దేశభక్తి భావాల ఉండాలని విద్యార్థులలో దేశబక్తి బావాలు నింపెడి ఒక్క ఎబివిపి మాత్రమేనని వారు అన్నారు అనంతరం నూతన ఎబివిపి గూడూరు నగర కార్యవర్గం ను ప్రకటించి గూడూరు నగర కార్యదర్శి గా వినయ్ ఎన్నికైనట్టు ప్రకటించారు అలాగే నూతనం గా ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలియచేశారు.... ఈ కార్యక్రమంలో మనోజ్ కుమార్, చిన్న, అల్తాఫ్, శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు

## నెలకాస్ట్ పరిశ్రమలో కార్మికుడి మృతి



**ఓజిలి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ఓజిలిమండలంలోని పెదపరియ గ్రామంలో ఉన్న నెలకాస్ట్ పరిశ్రమలో కార్మికుడు మృతిచెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. గూడూరు మండలంలోని ఇందిరానగర్కు చెందిన మల్లి కోటేశ్వరరావు (28) నెలకాస్ట్ పరిశ్రమలో టెక్నికల్ ఆఫరేటర్ గా పని చేస్తున్నాడు. బుధవారం తెల్లవారుజామున పరిశ్రమలో పనులు చేస్తున్న క్రమంలో క్రేన్ సెన్సార్ ఆన్కావడంతో మెటిరీయల్ కోటేశ్వరరావుపై పడడంతో అక్కడిక్కడికే మృతి చెందాడు. సమాచారం అందుకున్న నాయుడుపేట సీఐ వై వి సోమయ్య, ఓజిలి ఎస్సై దారం .ఆదిలక్ష్మీ పరిశ్రమ వద్దకు చేరుకుని పరిశీలించి కోటేశ్వరరావు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కేంద్రం సహకారంతోనే రాష్ట్రాభివృద్ధి..!

- కేంద్ర సహకారాన్ని ప్రజలకు ఎందుకు చెప్పడం లేదు?
- ప్రభుత్వాన్ని నిలదీసిన పురందేశ్వరి
- పురాతన మండపాలు కూల్చివేయడం సరైన పద్ధతి కాదు
- ఇష్టానుసారం చేస్తే ఊరుకోబోం
- టీటీడీ తీరుపై మండిపాటు, హెచ్చరిక
- వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసింది
- నగరంలో అభివృద్ధి పనులు పరిశీలన

**రాష్ట్రాభివృద్ధి కోసం నరేంద్రమోడీ పెద్దపీట వేస్తున్నారని, రాష్ట్రానికి కేంద్రం నిధులతోనే అభివృద్ధిలో ముందుకు సాగుతుందని, కానీ కేంద్ర సహకారాన్ని రాష్ట ప్రభుత్వం ఎందుకు ప్రజలకు చెప్పడం లేదని రాష్ట బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వం చేస్తున్న వైఖరి వల్లే స్వయంగా తామే కేంద్ర ప్రభుత్వం బిజెపి చేస్తున్న అభివృద్ధిపై వివరించేందుకు కార్యక్రమం చేపడుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసిందని ఆమె ధ్వజమెత్తారు**

**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం కేంద్రం ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి ఎంతో చేస్తుందన్నారు. తిరుపతి రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఆమె పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి చెందుతోందన్న విషయాన్ని ప్రజలు గమనించాలని సూచించారు. రాష్ట్రాభివృద్ధి కోసం నరేంద్రమోడీ పెద్దపీట వేస్తున్నారని పురేందేశ్వరి గుర్తు చేశారు. కేంద్ర సహకారాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ప్రజలకు చెప్పడం లేదని ప్రశ్నించారు. అందుకే తామే ఆంధ్ర రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని వివరించే కార్యక్రమం చేపట్టామన్నారు. నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న కార్యక్రమాలను బీజేపీ నేతలు పరిశీలించనున్నారు. వాటి వివరాలను ప్రజలకు తెలియజేయనున్నారు. కేంద్రం తరఫున చేపట్టే ప్రాజెక్టులను సందర్శించి వాటి వివరాలు తెలియజేసే కార్యక్రమంలో భాగంగా తిరుపతిలోని రైల్వేస్టేషన్‌ను పురందేశ్వరి సందర్శించారు. అక్కడ జరిగే వివరాలపై మాట్లాడారు. 1700 కోట్ల రూపాయల కేంద్ర ప్రభుత్వ నిధులతో పూతలపట్టు-నాయుడుపేట జాతీయ రహదారి నిర్మాణం జరుగుతోందని వివరించారు. అంతర్జాతీయ హంగులతో తిరుపతి రైల్వే స్టేషన్ నిర్మాణం 311కోట్ల రూపాయలతో జరుగుతోందని పేర్కొన్నారు. ఈ రెండు పనులతోపాటు ఐఐటి, ఐజర్ లాంటి



విద్యాసంస్థలకు 600 నుంచి 800కోట్ల రూపాయలను అందించింది కేంద్రమని తెలిపారు పురందేశ్వరి. మెరుగైన ప్రమాణాలతో విద్యను విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. స్మార్ట్ సిటీగా తిరుపతిని మార్చేందుకు 1695కోట్లను కేటాయించి 87 అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని గుర్తు చేశారు. తిరుపతిలో 21వేల తాగునీటి కనెక్షన్లు, 16వేల మురుగునీరు కాలువల నిర్మాణానికి సహకారం అందించిందని వివరించారు. అభివృద్ధిలో ప్రపంచంలోనే ఐదో స్థానంలో ఉన్న భారతదేశాన్ని మూడో స్థానానికి తీసుకొచ్చే ప్రయత్నం మోడీ చేస్తున్నారని అభినందించారు పురేందేశ్వరి. అన్ని రాష్ట్రాల సహకారం ఉంటేనే భారతదేశం అభివృద్ధిలో మూడవ స్థానంలోకి రాగలదని అభిప్రాయపడ్డారు. అదే టైంలో ఆ రాష్ట్రాల్లో కేంద్రం చేపట్టే పనులు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు.

**పురాతన మండపాలు కూల్చివేయడంపై అభ్యంతరం.**

పురాతన మండపాలను టిటిడి కూల్చివేయడం సరైన పద్ధతి కాదని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఖండించారు. తిరుపతి పర్యటనలో భాగంగా అలిపిరి పాదాల మండపం వద్ద ఉన్న గోశాలను ఆమె సందర్శించారు. అంతక ముందు అలిపిరి పాదాల మండపం వద్ద గల పురాతన మండపాలను ఆమె పరిశీలించారు. అనంతరం గోశాలలో గోపూజ నిర్వహించి గోవులకు ఆహారంగా దానా తినిపించారు.. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి మీడియాతో మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలుగా జిల్లాల పర్యటనను శ్రీవారి పాదాల చెంత నుంచి ప్రారంభించడం స్వామి వారి అనుగ్రహంగా, తన అదృష్టంగా భావిస్తున్నట్లు పురందేశ్వరి చెప్పారు. తిరుపతిలో కేంద్ర ప్రభుత్వం సహకారంతో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించామన్నారు పురందేశ్వరి. అలిపిరి పాదాల మండపం వద్ద ఉన్న పురాతన మండపాన్ని పునరుద్ధరణ పేరుతో వాటిని తొలగించే వియోచనలో ఉన్నట్టు టీటీడీ ఉందని, వంద సంవత్సరాలు పైబడిన కట్టడాలను తొలగించకూడదని నిబంధనలు ఉన్నాయని గుర్తు చేశారు. ఈ మధ్యకాలంలో ఏఎస్ఐ సవరణ చేస్తూ దాదాపు 75 సంవత్సరాల పైబడిన కట్టడాలను ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా అనుమతితో పర్యవేక్షణలో మాత్రమే కూల్చివేయాలని నిబంధనలు ఉన్నాయని తెలిపారు. అలిపిరి పాదాల మండపం వద్ద ఉన్న పురాతన మండపం దాదాపు 500 సంవత్సరాల పైబడిందని కనుక టీటీడీ పునరుద్ధరణ పనులు చేపట్టాలన్న ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ పర్యవేక్షణలో జరగాలని బిజెపి డిమాండ్ చేస్తున్నట్లు ఆమె చెప్పారు. తిరుమలలోని పార్వేటి మండపంను పునరుద్ధరణ పేరుతో పూర్తిగా తొలగించి ఇష్టానుసారం పార్వేటి మండపంలో నిర్మించడం సరైనది కాదని ఇలాంటి ఘటనపై బిజెపి పోరాటంకు సిద్ధంగా ఉంటుందని అన్నారు పురందేశ్వరి. శ్రీవారి భక్తులు సమర్పించేటువంటి కానుకలతో హిందూ ధర్మ పరిరక్షణకు గాని, ధార్మిక కార్యక్రమాలకు మాత్రమే ఉపయోగించాలని, భక్తుల సమర్పించిన నగదులో ఒక్క శాతం తిరుపతి నగరం మున్సిపాలిటీలో అభివృద్ధి చేయాలని ప్రతిపాదనపై పోరాటం చేస్తే వైసిపి ప్రభుత్వం వెనక్కు తగ్గిందన్నారు. అనేక టాక్స్ ల ద్వారా ప్రభుత్వంకు నగదు అందుతుందని, ఆ నగదుతోని తిరుపతి అభివృద్ధిని ప్రభుత్వం చేయాలని ఆమె చెప్పారు.. దోపిడీ వైఖరిగా స్వామివారికి సమర్పించిన కానుకలను తిరుపతి అభివృద్ధికి ఒక శాతం తీసుకోవడం మంచిది కాదని బిజేపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరీ తప్పుబట్టారు.

ప్రజాప్రశ్న
గురువారం 2 నవంబర్ 2023

# అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది



జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ

**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ఆంధ్రరాష్ట్ర ఆవిర్భావానికి కృషిచేసి అసువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరవలేనిదని, ప్రజల మనస్సుల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ అన్నారు. బుధవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ వెంకటేశ్వర కస్తూర్బ కళాక్షేత్రంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి ఆనం అరుణమ్మ, నెల్లూరు నగరం మేయర్ పోట్లూరి స్రవంతి, నెల్లూరు నగర పాలక సంస్థ కమీషనర్ వికాస్ మర్మత్, అసిస్టెంట్ కలెక్టర్ సంజనా సింహ, జిల్లా రెవెన్యూ అధికారి లవన్న, ఆర్డిఓ మలోలతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ, శ్రీ పొట్టి శ్రీరాములు గారు 1901 మార్చి 16న మద్రాసులో జన్మించడం జరిగిందన్నారు. అప్పట్లో మద్రాసు రాష్ట్రంలో నివస్తున్న తెలుగువారికి మద్రాశీయులుగా గుర్తింపు వుండేదని, తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం వుండాలని శ్రీ పొట్టి శ్రీరాములు గారు ఆమర నిరాహార దీక్ష చేసి 1952 లో అసువులు బాసిన సంధర్భంగా, ఆయన ప్రాణత్యాగ ఫలితంగా 1953 లో ప్రత్యేక తెలుగు రాష్ట్ర ఏర్పాటు కావడం జరిగిదన్నారు. ప్రత్యేక తెలుగు రాష్ట్రం ఏర్పాటుకు ప్రాణ త్యాగం చేసిన శ్రీ పొట్టి శ్రీరాములు మన అందరి హృదయాల్లో అమరజీవి అయ్యారని, నేడు మన మధ్య లేకపోయినప్పటికి వారు చేసిన ప్రాణత్యాగం ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ మాట్లాడుతూ, తెలుగు భాష కోసం తెలుగు ప్రజల కోసం ఆంధ్రరాష్ట్ర ఆవిర్భావానికి ప్రాణత్యాగం చేసిన గౌరవ అమరజీవి పొట్టి శ్రీరాములు గారు జిల్లా వాసులు కావడం మనకెంతో గర్వకారణమని, శ్రీ పొట్టి శ్రీరాములు జన్మించిన ఈ జిల్లాలో కలెక్టర్ గా పనిచేయటానికి అవకాశం కల్గడం ఎంతో గర్వంగా వుందన్నారు. 1947 ఆగష్టు 15న దేశానికి స్వాతంత్ర్యం సిద్దించిన తరువాత, 1950 జనవరిన గణతంత్ర ప్రజాస్వామ్య దేశంగా ఏర్పడిన తరువాత, ఆ రోజు వున్నటువంటి రాష్ట్రాల్లో తెలుగు మాట్లాడేవారికి ప్రత్యేకంగా రాష్ట్రం వుండాలన్న లక్ష్యం తో, ఆంధ్ర రాష్ట్ర సాధనకు శ్రీ పొట్టి శ్రీరాములు గారు ప్రాణాలు అర్పించడంతో 1953 సంవత్సరంలో కర్నూలు రాజధానిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడటం జరిగిందన్నారు. అప్పటి నుండి ప్రతి సంవత్సరం నవంబర్ 1వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాలను ఘనంగా జరుపుకోవడంతో పాటు శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగాన్ని స్మరించుకోవడం జరుగుచున్నదన్నారు. చరిత్ర అనేది చాలా చాలా ముఖ్యమని, చరిత్రను మర్చిపోరాదని, చరిత్ర ఒక సబ్జెక్ట్ గా చూడకుండదని, చరిత్రలో చాలా విషయాలు వుంటాయన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలన్నారు. ఈ రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటు కావడానికి ప్రాణ త్యాగం చేసిన శ్రీ పొట్టి శ్రీరాములు ను అలాగే స్వాతంత్ర్య సమరంలో ప్రాణత్యాగం చేసిన మహనీయులందరిని మనమంతా గుర్తు చేసుకొంటూ వారి అడుగుజాడల్లో ముందుకు పోవాల్సిన అవసరం వుందన్నారు. నెల్లూరు నగరం మేయర్ శ్రీమతి పోట్లూరి స్రవంతి మాట్లాడుతూ, తెలుగు వారంతా ఒకే రాష్ట్రంలో జీవించాలన్న లక్ష్యంతో ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించి అమరజీవి అయిన మహాపురుషుడు శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని, వారిని స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై వుందన్నారు. ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు ఎందరో అసువులు బాసి అమరజీవులైనారని, వారిలో అమరజీవి పొట్టి శ్రీరాములు ముఖ్యులని, అలాంటి మహనీయులను నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాల్సిన అవసరం వుందన్నారు. మాజీ శాసన మండలి సభ్యులు మాదాసు గంగాధరం మాట్లాడుతూ, ప్రాణాలు అర్పించి ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన మహనీయులు శ్రీ పొట్టి శ్రీరాములును ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం వుందన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ కె.వి. చలమయ్య మాట్లాడుతూ, అమరజీవి పొట్టి శ్రీరాములు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని మహాత్మా గాంధీ గారి మన్ననలు పొందిన గొప్ప వ్యక్తి అన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు ప్రాణత్యాగం చేసిన మహనీయులని, వారి జీవిత చరిత్రను వివరిస్తూ ఆయనతో వున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధు%ౌ





## సోమిరెడ్డి జీవితం – సర్వేపల్లికి అంకితం

బాబు షూరిటీ – భవిషత్ కి గ్యారెంటీప్రచార కార్యక్రమంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** బుధవారం పొదలకూరు మండలం ముదిగేడు గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇంటింటికి తిరుగుతూ "భవిష్యత్ కి గ్యారెంటీ 'బాబు షూరిటీ"కరపత్రాలను, బాండ్ లను స్థానికులతో కలసి అందించి ప్రచారం చేశారు. తర్వాత ప్రజావేదిక సమావేశం ఏర్పాటు చేసి ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను గురించి వివరించారు. 2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు నాయుడు గారు ప్రవేశపెట్టిన మహాశక్తి, మిని మ్యానిఫెస్టో,ల గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.



## వైసీపీని ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయి



- టీడీపీతోనే రాష్ట్రానికి భవిష్యత్
- బాబు రాకతో జగన్ మోహన్ రెడ్డి కి వణుకు
- బాబు పై ఎన్ని కేసులు పెట్టినా ఏం సాధించలేరు
- మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

చంద్రబాబు, నాయుడు లాంటి విజన్ ఉన్న వ్యక్తినే ఈ సైకో జగన్ మోహన్ రెడ్డి అక్రమంగా అరెస్టు చేయించి పైశాచిక ఆనందాన్ని పొందారని. ప్రజలు వైసీపీని తరిమికొట్టే రోజులు దగ్గరపడ్డాయని. కాబట్టి మనమందరం ఏకతాటిపై పనిచేసి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయడమే. లక్ష్యంగా పెట్టుకోవాలని అన్నారు. బెయిల్పై చంద్రబాబు విడుదల కావడంతో జగన్కు వణుకు పుట్టిందని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ అన్నారు. బుధవారం భవిషత్ కి గ్యారెంటీ - ఇది బాబు గ్యారెంటీ కార్యక్రమంలో ఇంటింటికి తిరుగుతూ బాబు అక్రమా కేసులపై ప్రజలకు వివరించారు.వైసీపీ నేతలు సిగ్గు శరం వదిలేసి తిరుగుతున్నారని, చంద్రబాబు విడుదల సందర్భంగా నిర్వహించిన ర్యాలీకి, వచ్చిన జన ప్రభంజనాన్ని చూసి నివ్వెరపోయారన్నారు. తాను అపరమేధావినన్నట్లు జగన్ వ్యవహరించడం సిగ్గు చేటన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టై జగన్మోహన్ రెడ్డిని,వైసీపీ నేతల్ని. ప్రజలు చీకుడుతున్నారని ఇంకా సిగ్గులేకుండా నోటికొచ్చి నట్లు మాట్లాడుతున్నారన్నారు. కోర్టు నిబంధనలున్నా చంద్రబాబుకు మద్దతు తెలిపేందుకు వేలాది మంది జనం వచ్చినట్లు తెలిపారు. చంద్రబాబుకు మద్దతుగా ప్రజలు ర్యాలీ చేస్తే వైసీపీ నేతలకు ఇబ్బందేంటని ప్రశ్నించారు

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ఆంధ్ర రాష్ట్ర ప్రజలు వైసీపీని తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని టిడిపి తోనే ఈ రాష్ట్రానికి చక్కటి భవిష్యత్తు ఉందని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ అన్నారు. జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన భవిషత్ కి గ్యారెంటీ – ఇది బాబు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగాగూడూరు పట్టణంలోని (15,17 వార్డులు ) అలగనాధ స్వామి దేవాలయం వీధి లో నాయకులు కార్యకర్తలతో కలసి ఇంటింటికి తిరుగుతూ పథకాల గురించి తెలుపుతూ భవిష్యత్ కి గ్యారెంటీ బాండ్ లను ప్రజలకు అందజేశారు.మాజీ ఎమ్మెల్యే పాశం స్థానిక నాయకులు దువ్వూరు రవీంద్ర రెడ్డి,పెప్పళ్ళ అమరయ్య నాయుడు, ఆర్ ఎస్ కె సద్దాం, పూర్ణచంద్ర రావు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక వార్డు లో ఇంటింటికి తిరుగుతూ బాబు తేదేపా అధికారంలోకి వస్తే చేయబోయే పథకాలను వివరించి, స్థానికులతో కలసి ప్రజావేదిక సమావేశం ఏర్పాటు చేసి ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను తెలిపడం జరిగిందని ఆయన తెలిపారు.మహిళలకు మినీ మ్యానీఫెస్టోలోని అంశాలైన తల్లికి వందనం ద్వారా ఇంట్లో చదువుతున్న ప్రతీ ఒక్కరికి యేటా 15 వేలు, ఆడబిడ్డ నిధి ద్వారా ప్రతీ నెల 15 వందలు, అన్నదాతలకు యేటా 20 వేల ఆర్థిక సహాయం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగ యువతకు యువగళం ద్వారా ఉద్యోగాల కల్పన, దీపం పథకం ద్వారా యేటా 4 సిలిండర్లు ఉచితంగా అందచేయటం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్,కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి,పట్టణం / మండలం పార్టీ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, కొండూరు వెంకటేశ్వర్లు రాజు,జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, మాజీ కౌన్సిలర్లు వాటంబేటీ శివకుమార్,తాతపూడి ఇశ్రాయేలు కుమార్ ,ఎండి.నాజరుద్దిన్,మైనారిటీ అధ్యక్షులు ఎండి .అబ్దుల్ రహీం,నరసింహులు,మహిళలు రాష్ట్ర మహిళా కార్యదర్శి గుండాల లీలావతి,సుధ,లక్ష్మి,రాజేశ్వరి, ఎస్సీ.బీసీ.సెల్ అధ్యక్షులు పల్లి కోటేశ్వరరావు,శివ ప్రసాద్ గౌడ్,అలీ హుస్సేన్,బూత్ కన్వీనర్ కొమ్మూరు సుమన్,వాసిలి ప్రవీణ్, అనిల్,యువత వేముల సునీల్,గుండాల సందీప్,శ్రీకాంత్,వెంకట సాయి,పార్వతయ్య,అరుణ్, స్థానికులు తదితరులు అధిక సంక్యలో పాల్గొన్నారు.



ప్రజాప్రశ్న గురువారం 2 నవంబర్ 2023




# అమరజీవి త్యాగం మరువలేం

- విద్యాశాఖ అధికారిణి శైలజ
- ఓజిలి విద్యాశాఖ కార్యాలయంలో
- ఘనంగా ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ వేడుకలు

**ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తెలుగు వారి ఆత్మగౌరవానికి, ఔన్నత్యా నికి ప్రతినిధిగా మొట్టమొదటి సారిగా బాషా ప్రయుక్త రాష్ట్రాలకు నాంది పలికి 58 రోజుల పాటు అమరణ నిరాహర దీక్ష చేపట్టి ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు అమర జీవిగా నిలిచారన్నారు మండల విద్యాశాఖ అధికారిణి శైలజ అన్నారు.ఓజిలి మండల కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ శైలజ ఆధ్వర్యంలో బుధవారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండాను ఎంఈఓ శైలజ, ఎంఈఓ చంద్రశేఖర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఎంఈఓ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆనంతరం ఎంఈఓ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటు అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగఫలితమని, దేశంలో అనేక బాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు పొట్టి శ్రీరాములు ఆద్యుడని గుర్తుచేసుకుంటూ, స్వాతంత్ర్యం సిద్దించే నాటికి దేశంలో అనేక సంస్థానాలు, రాజ్యాలు ఉన్నాయని వాటినన్నింటిని ఏకంచేసిన పిదప పరిపాలన సౌలభ్యం కొరకు రాష్ట్రాలు . ఏర్పాటు చేయడం జరిగిందని, ఒకే బాష మాట్లాడే వారికి ఒకేరాష్ట్రం ఉండాలని, వివక్షకు గురవుతున్న తెలుగువారికి ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం ఏర్పాటుచేయాలని అమరజీవి పొట్టి శ్రీరాములు గాందేయ నిరాహార దీక్ష వాదంతో ఆరువారాల పాటు ఆమరణ చేసి ప్రాణత్యాగం చేసారన్నారు. వారి త్యాగఫలితంగా ప్రజాగ్రహానికి తలొగ్గి కేంద్ర ప్రభుత్వం భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కమిటీ వేసి అమలు చేయడం జరిగిందని, ఫలితంగా 1956 నవంబరు 1వ తేదీన ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు జరిగిందని తెలిపారు.ప్రజల కోసం వారి జీవితాన్ని త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు వంటి స్వాతంత్ర్య సమరయోదుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని ప్రజలకు ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి బోధన అందించాలని, విద్యార్థి విద్యార్థులు ఆయనను స్ఫూర్తి చేసుకొని కష్టపడి ఇష్టపడి చదివి సమాజానికి మేలు చేయాలని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో ఎంఈవోలు శైలజా, చంద్రశేఖర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం నేషనల్ ఎడ్యుకేషనల్ అచీవ్మెంట్ సర్వే మీద బుధవారం ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ లు శైలజ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు.అందులో భాగంగా ఓజిలి మండలము లో 31 స్కూల్స్ ను ఎంపిక చేయడం జరిగిందని వారి తెలిపారు. ఈ నెల 3 వ తేదీన 31 స్కూల్స్ లో పరీక్షలు నిర్వహించబడతాయని అందుకు ప్రధాన ఉపాధ్యాయులకు పిల్డ్ ఇన్ వెస్తిగేటర్సు గా విశ్వం డిగ్రీ కళాశాల విద్యార్థుల కు ఎంఈఓ లు ట్రైనింగ్ ఇచ్చారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




